# GUIDELINES FOR FILLING UP THE APPLICATION FORM-7
## General Instructions

**Who can file Form-7**

1. Can be filed only by a person whose name is already included in that roll in order to object inclusion of a name proposed to be included in that part of the electoral roll or for seeking deletion of a name already included in that part of the electoral roll.

**When Form-7 can be filed**

1. The application can be filed after draft publication of electoral roll of the constituency to object to the proposed inclusion of an entry in the draft roll. The application is to be filed within the specific days provided for the purpose. Due publicity is given about the above period when the revision programme is announced.
2. Only one copy of the application is to be filed.
3. The Application seeking deletion of an entry from the final electoral roll can be filed through out the year even when the revision programme is not going on. During non-revision period, application must be filed in duplicate.

**Where to file Form-7**

1. During revision period, the application can be filed at the designated locations where the draft electoral roll is displayed (mostly polling station locations) as well as the Electoral Registration Officer and Assistant Electoral Registration Officer of the constituency.
2. During other period of the year when revision programme is not going on, the application can be filed only with the Electoral Registration Officer.

**How to Fill up Form-7**

1. The application should be addressed to the Electoral Registration Officer of the constituency in which another elector registered in that roll objects the proposed inclusion of an entry in the draft electoral roll. The name of the constituency should be mentioned in the blank space.
2. **Details of person inclusion of whose name is objected to / Details of person whose entry is to be deleted :**

   Out of the two alternative options, the first alternative is relevant after draft publication of electoral roll during revision of electoral roll. In other words to show the objected entry in the draft roll in the list of deletions at the time of final publication of the roll. The second alternative is relevant during continuous updation after final publication of electoral roll. In other words for deletion of an entry already included in the final electoral roll.

   (*Please strike out the inappropriate alternative while filling up the Form)*

Besides the name of the person whose entry is objected for inclusion or sought to be deleted, the other details of the electoral roll **Part No**., **Serial No. of the entry in that Part of electoral roll and Identity Card No. issued to that person** are also required to be filledup. These details are available in the relevant part of electoral roll. The **Part No.** of the electoral roll is printed on the right hand top corner of the electoral roll. Every entry is given a serial number. Please check the electoral roll and write the serial number at which the name of the person whose entry is objected for inclusion/sought to be deleted is listed. In case the person has already been issued an Identity Card that No.is also printed against that entry. Please write that card no. in full in the space provided.

Separate Application is required to be filed for objecting inclusion/seeking deletion of each entry.

Please also give your full name and address on the acknowledgement and intimation portions.

Please give your mobile number and E-mail I.D in the Form , which is optional , as the same, if given, may be used by the Electoral Registration Officer for further communication with the applicant whenever required.

**3. Details of objector**

An “Objector” can file Application in Form 7 only in respect of persons included in the part of the electoral roll in which he/she is registered. In Part II of the Application, the objector has to fill up in the space provided his/her name including surname, relation’s name (Father/ Mother/Husband), sex, part no. of electoral roll and serial number at which his/her name is registered in that part of the electoral roll.

The Objector must fill up his full address in the space provided in Part III of the Application.

**4. Reason(s) for objection / deletion.**

In Part IV of the Application, the applicant ‘objector’ must specify the reason(s) as to why according to him/her the person whose name is objected is not qualified for inclusion in that part of electoral roll viz. Due to death, due to shifting, not ordinarily residing at the registered address etc.. The onus of proof to substantiate the reason given for removal of the name lies with the Objector.

**5. Declaration**

In Part V of the Application the applicant must give a declaration that the facts and particulars mentioned in the application are true to the best of his/her knowledge and belief. Please indicate date from which you are residing in the given address. Giving a false declaration is punishable under section 31 of the Representation of the People Act, 1950.

## 7వ నమూనా దరఖాస్తును భర్తీచేయడానికి మార్గదర్శక సూత్రాలు - సాధారణ సూచనలు

**7వ నమూనాను ఎవరు దాఖలు చేయవచ్చును.**

1. ఓటర్ల జాబితాలోని ఆ భాగంలో పేరును చేర్చాలనే ప్రతిపాదనను ఆక్షేపిస్తూ లేదా ఓటర్ల జాబితా పార్టులోని ఇదివరకే చేర్చిన పేరును తొలగించాలని కోరడానికి, ఆ జాబితాలో పేరును చేర్చిన వ్యక్తి మాత్రమే దాఖలు చేయవచ్చును.

**7వ నమూనాను ఎప్పుడు దాఖలు చేయవచ్చును.**

1. నియోజక వర్గం ఓటర్ల జాబితా ముసాయిదా ప్రకటన తర్వాత ముసాయిదా జాబితాలో ఏదైని నమోదును ఆక్షేపించడం కోసం దరఖాస్తును సమర్పించవచ్చును. ఇందుకోసం నిర్దేశించిన నిర్దిష్ట రోజులలోపే దరఖాస్తును సమర్పించాలి. సవరణ కార్యక్రమాలు ప్రకటించినపుడు ఈ కాలపరిమితి గురించి తగురీతిగా ప్రచారం చేయబడుతుంది.
2. కేవలం ఒక దరఖాస్తు ప్రతిని మాత్రమే సమర్పించాలి.
3. తుది ఓటర్ల జాబితాలో ఏదేని నమోదును తొలగించవలసిందిగా కోరుతూ, సవరణ కార్యక్రమం జరగని సందర్భంలో కూడా సంవత్సరం అంతటా ఎప్పుడైనా దరఖాస్తును చేసుకోవచ్చును. సవరణ జరగని కాలంలో దరఖాస్తును రెండు ప్రతులలో సమర్పించాలి.

**7వ నమూనాను ఎక్కడ దాఖలు చేయవచ్చును**

1. సవరణకాలంలో, ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రదర్శించిన ప్రకటించిన ప్రాంతాలవద్ద (చాలామట్టుకు పోలింగ్ స్టేషన్ ప్రాంతాలు), అలాగే నియోజకవర్గం యొక్క ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి, అసిస్టెంట్ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి సమక్షంలో దరఖాస్తును దాఖలు చేయవచ్చును.
2. సవరణ జరగని కాలంలో, సంవత్సరంలోని మిగిలిన కాలంలో దరఖాస్తును ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి సమక్షంలో మాత్రమే దాఖలు చేయాలి.

**7వ నమూనాను ఎలా భర్తీ చేయాలి**

1. ముసాయిదా ఓటర్ల జాబితాలో ఇదివరకే రిజిష్టరయిన ఎవరేని ఇతర ఓటరు పేరును చేర్చడాన్ని అభ్యంతరం తెలియజేస్తూ నియోజకవర్గం యొక్క ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారికి దరఖాస్తును సమర్పించాలి. ఖాళీ ప్రదేశంలో నియోజకవర్గం పేరును తెలియజేయాలి.
2. జాబితాలో పేరును చేర్చడంలో అభ్యంతరం తెలియజేసిన వ్యక్తి వివరాలు / నమోదును తొలగించవలసిన వ్యక్తి వివరములు

   పైన తెలియజేసిన రెండు ప్రత్యామ్నాయాలకు గాను, ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రకటించిన తర్వాత, ఓటర్ల జాబితా సవరణ సందర్భంగా మొదట ప్రత్యామ్నాయంకు సంబంధించినది. మరోవిధంగా చెప్పాలంటే తుది జాబితా ప్రచురణ సందర్భంగా ముసాయిదా జాబితా నుండి తొలగించినవారి జాబితాలో అభ్యంతరం తెలియజేసిన నమోదును చూపాలి. ఓటర్ల జాబితా తుది ప్రచురణ తర్వాత నిరంతర తాజా ప్రక్రియ సందర్భంగా రెండవ ప్రత్యామ్నాయం అమలవుతుంది. మరోవిధంగా చెప్పాలంటే తుది ఓటర్ల జాబితాలో ఇప్పటికే చేర్చిన నమోదును తొలగించడం కోసం... (దరఖాస్తును భర్తీ చేసేటప్పుడు సముచితం కాని ప్రత్యామ్నాయంను కొట్టివేయండి)

   జాబితాలో చేర్చడానికి అభ్యంతరం తెలియజేసిన లేదా తొలగించాలని కోరిన వ్యక్తి యొక్క పేరుతో పాటు ఓటర్ల జాబితాలోని ఇతర వివరాలు అంటే ఓటర్ల జాబితాలోని పార్టు నెంబరు, ఆ ఓటర్ల జాబితా పార్టులోని నమోదు యొక్క వరుస సంఖ్య, అట్టి వ్యక్తికి జారీచేసిన గుర్తింపుకార్డు నెంబరు వంటి ఇతర వివరాలను కూడా భర్తీ చేయాలి. ఆ వివరాలు ఓటరు జాబితా సముచిత పార్టులో లభ్యంగా ఉంటాయి. ఓటర్ల జాబితా పార్టు నెంబరును ఓటర్ల జాబితా పై భాగాన కుడిప్రక్కన ముద్రించబడి ఉంటుంది. ప్రతి ఎంట్రీకి ఒక వరుస సంఖ్యను ఇవ్వడం జరగుతుంది. ఓటర్ల జాబితాను పరిశీలించండి. జాబితాలో చేర్చే నమోదుకు అభ్యంతరం తెలియజేసిన / జాబితా నుండి తొలగించాలని కోరిన వ్యక్తి యొక్క పేరు వద్ద గల వరుస సంఖ్యను వ్రాయండి. అట్టి వ్యక్తికి ఇప్పటికే గుర్తింపు కార్డును జారీచేసినట్లయితే ఆ నెంబరు కూడా అందుకు సంబంధించిన నమోదులో ముద్రించి ఉంటుంది. అట్టి కార్డు నెంబరును అందుకోసం ఇచ్చిన ఖాళీలో పూర్తిగా నింపండి.

   జాబితాలో చేర్చడానికి / అక్షేపణ తెలియజేయడానికి ప్రతి నమోదుకు వేరు వేరు దరఖాస్తులను సమర్పించవలసి వుంటుంది.

   రశీదు, సమాచార భాగాలలో దయచేసి మీ పూర్తి పేరు, చిరునామా వ్రాయండి. మీకు ఇష్టమైతే, దయచేసి మీ మొబైల్ నెంబరు, ఇ-మెయిల్ ఐ.డి.లను నమూనాలో వ్రాయండి. వీటిని ఇచ్చినట్లయితే అవసరమైనపుడు దరఖాస్తుదారునితో ఓటరు నమోదు అధికారి సంప్రదించడానికి వాటిని ఉపయోగించవచ్చును.

3. **ఆక్షేపణ తెలియజేసే వ్యక్తి వివరాలు**

   ఒక "ఆక్షేపణదారు" ఆయన / ఆమె రిజిస్టరయినట్టి ఓటర్ల జాబితా పార్టులో చేర్చిన వ్యక్తుల విషయంలో 7వ నమూనాలో మాత్రమే దరఖాస్తును సమర్పించాలి. దరఖాస్తులోని 2వ భాగంలో ఆక్షేపణదారు ఇంటిపేరుతో సహా ఆయన / ఆమె పేరు, బంధువుల పేరును (తల్లి / తండ్రి / భర్త) పురుషుడు / మహిళ ఓటరు జాబితాలో పార్టు నెంబరు, ఓటర్ల జాబితాలోని ఆ పార్టులో ఆయన / ఆమె పేరు రిజిస్టరయిన సీరియల్ నెంబరును రాయాలి.

   దరఖాస్తులోని 3వ భాగంలో గల స్థలంలో ఆక్షేపణదారు తమ పూర్తి చిరునామాను తప్పనిసరిగా నింపాలి.

4. **ఆక్షేపణ / తొలగింపును కోరడానికి గల కారణాలు**

   దరఖాస్తులోని IV వ విభాగంలో "ఆక్షేపణదారు" ఆ ఓటర్ల జాబితా పార్టులో చేర్చడానికి తాను అభ్యంతరం తెలియజేసిన వ్యక్తి ఆమె / ఆయన ఎందుకు అర్హుడు కాడో అంటే మరణించిన కారణంగా, అక్కడనుండి మారిపోయిన కారణంగా రిజిస్టరయిన అడ్రసులో సాధారణంగా నివాసం వుండని కారణంగా,వంటి కారణాలను స్పష్టంగా తెలియజేయాలి. పేరును తొలగించడానికి తెలియజేసిన కారణాలను నిర్ధారించే బాధ్యత ఆక్షేపణదారుపై వుంటుంది.

5. **ధృవీకరణ**

   దరఖాస్తులోని V భాగంలో దరఖాస్తుదారు ఆ దరఖాస్తులో తెలియజేసిన వాస్తవాలు, వివరాలు ఆయన / ఆమెకు తెలిసినంతవరకు, విశ్వసించినంతవరకు వాస్తవమని ధృవీకరించాలి. తెలియజేసిన చిరునామాలో మీరు ఏ తేదీ నుండి నివాసం వుంటున్నారో తెలియజేయండి. తప్పడు ధృవీకరణను ఇచ్చినప్పడు 1950 ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని 31వ విభాగం క్రింద శిక్షార్హులు.